హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మెట్‌పల్లి: లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మల్లాపూర్, డిసెంబర్ 7: హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన 93 మందికి రూ.39,45,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు పంట రుణమాఫీ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతు భరోసా డబ్బులు ఇప్పటికీ అన్నదాతల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రజల సంక్షేమం కోసం ఏనాడు సంక్షేమ పథకాల అమలు ఆపలేదని తెలిపారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని, గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే, భారతీయ కిసాన్ సంఘ్ మండలాధ్యక్షుడు కల్లెం మహిపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కాసారపు భూమారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాలీల రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కోసం విధిస్తున్న ఆలస్యం రుసుమును మినహాయించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి ప్రతం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, డిసెంబర్ 7: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 151 మంది లబ్ధిదారులకు రూ. 56 లక్షల 17 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అందజేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారు సాయిరెడ్డి, కందరి ప్రతాప్‌రెడ్డి, బంగారుకాళ్ల కిశోర్, రాజిరెడ్డి, జావిద్, ఒజ్జెల శ్రీనివాస్, బర్ల రమేశ్, భీమనాతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై దొరికిన రూ.3 లక్షలు

- ప్యాక్ చేసి ఉన్న రూ. 500 నోట్ల కట్టలు
- పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్న వ్యాపారులు

మెట్‌పల్లి, డిసెంబర్7: పట్టణంలో రోడ్డుపై ప్యాక్ చేసి పడి ఉన్న రూ.500 నోట్ల కట్టలను స్థానిక దుకాణ యజమానులు పోలీసులకు అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు. శనివారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి చావిడి వైపు వెళ్లే రహదారిలో మసాల దుకాణం ఎదుట రోడ్డుపై నోట్ల కట్టల ప్యాకెట్ పడి ఉన్నట్లు షాపు యజమానులు మారుతి, కంభంపాటి కిరణ్‌కుమార్ గుర్తించారు. వెంటనే ఆ నోట్ల కట్టల ప్యాక్‌ను తీసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ నిరంజన్‌రెడ్డికి అప్పగించారు. ప్యాక్‌లో 500 నోట్లతో కూడిన ఆరు కట్టలు (మూడు లక్షలు) ఉన్నవని, ఎవరో డబ్బులు తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినట్లుగా భావిస్తున్నారు. ఎవరైనా ఈ డబ్బులను పోగొట్టుకుని ఉంటే అందుకు సంబంధించిన సరైన ఆధారాలు తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి డబ్బులను తీసుకోవాలని సీఐ తెలిపారు. నిజాయితీగా తమ షాపు ముందు దొరికిన డబ్బులను అప్పగించిన వ్యాపారులను సీఐ అభినందించారు.

ఎల్వోసీ అందజేత

జగిత్యాల, డిసెంబర్ 7: పట్టణంలోని 29 వార్డుకు చెందిన కే సునీల్‌కు రూ. 2.50 లక్షలు, 35వ వార్డుకు చెందిన జీ శైలజకు రూ. లక్షా 50 వేలు, అయోధ్య గ్రామానికి చెందిన బీ సరోజనకు రూ. లక్షా పది వేల విలువైన ఎల్వోసీ మంజూరైంది. కాగా, లబ్ధిదారులకు శనివారం ఎల్వోసీ పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, కౌన్సిలర్లు అనిల్, పంబాల రామ్‌కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి తిరు కల్యాణం

కోరుట్ల, డిసెంబర్ 7: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత ఆలయంలో శనివారం సుబ్రహ్మణ్య షష్టి పురస్కరించుకొని శ్రీవల్లి దేవీ సమేత సుబ్రహ్మణ్యస్వామి తిరు కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో స్వామి వారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అంతకు ముందు ఆలయంలో పుణ్యాహవాచనం, కల్యాణ క్రతువు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఆలయ కమిటీ, కంఠేశ్వర సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జగిత్యాలలో కల్తీపాల దందా

జగిత్యాల, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలో ఓ కుటుంబం కల్తీ పాలు తాగి అనారోగ్యంతో మంచం పట్టింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాలలోని సాయిరాంనగర్‌కు చెందిన కరబూజ లావణ్య మేడిపల్లి మండలం వెంకట్రావుపేటకు చెందిన మైదం మల్లయ్య వద్ద రోజూ పాలు తీసుకొని కుటుంబమంతా తాగుతున్నారు. అయితే కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆ పాలు డెటాల్ వాసన వస్తుందని, అనుమానం వచ్చిన పాలను గమనించేందుకు మూడు రోజులు నిల్వ ఉంచారు. అయినా పాలు పగలకుండా ఉండడంతో మల్లయ్యను నిలదీశారు. అనంతరం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఫుడ్ సెఫ్టీ ఇన్‌స్పెక్టర్ అనూష ఘటనా స్థలానికి వచ్చి పాల శాంపిళ్లను తీసుకుని ల్యాబ్‌కు పంపారు. విచారణ జరుపుతున్నామని, పాలు పోసే వ్యక్తి ఇంటికి వెళ్లి ఇంటితో పాటు పరిసరాలను పరిశీలించారు. తినేసోడా ఉండడంతో దాన్ని ల్యాబ్‌కు పంపించారు. పాల శాంపిళ్ల రిపోర్టు వచ్చిన తర్వాత మల్లయ్యపై చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

కావలెను

★ వాటర్ ప్లాంట్‌లో వాటర్ సప్లయ్ చేయుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్లు మరియు హెల్పర్స్ కావలెను. భోజనం మరియు రూం+వసతి కలదు. మరిన్ని వివరాలకు సంప్ర॥ కిరణ్ వాటర్ ప్లాంట్ భగత్‌నగర్, కరీంనగర్. సెల్: 6262229222
NTK-335556

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189



ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులు

వెలమ సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వెంకట్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అయిల్నేని సాగర్‌రావు, ఉపాధ్యక్షులుగా బండారి దివాకర్‌రావు, సురిగినేని కమలాకర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా దన్నపునేని వేణుగోపాల్‌రావు, కోశాధికారిగా వెన్నమనేని కృష్ణారావు, సంఘటిత కార్యదర్శులుగా అయిల్నేని రవీందర్‌రావు, ఇమ్మనేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులుగా మేన్నేని సురేందర్‌రావు, తాండ్ర అనిల్‌రావు, యాచమనేని అజయ్‌రావు, మేన్నేని ప్రవీణ్‌రావు, కల్వకుంట్ల రాంప్రసాద్‌రావు, పునుగోటి సురేందర్‌రావు, మహిళా కార్యవర్గ సభ్యులుగా బల్మూరి సరళ, బోయినిపెల్లి హరిప్రియ, అయిల్నేని శ్రీలత ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారిగా దామోదర్‌రావు వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందించారు.

సంక్రాంతి తర్వాత రైతు భరోసా

సారంగాపూర్, డిసెంబర్ 7: సంక్రాంతి తర్వాత రైతు భరోసా అమలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. అర్వల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలో 30 రహదారుల నిర్మాణానికి రూ. 1.38 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, విండో చైర్మన్ ఏలేటి నర్సింహా రెడ్డి, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, ప్రభాకర్, సుధాకర్ రావు, తోడేటి శేఖర్ గౌడ్, ఎండబెట్ల ప్రసాద్, శ్యాంసన్, సురేశ్, గ్యాబ్రెల్, చిరంజీవి, గంగన్న, గంగారెడ్డి, తిరుపతి రెడ్డి, సాగర్, హన్మంతు, ఏఈ రాజమల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

రాయికల్, డిసెంబర్ 7: ఇటిక్యాలలోని జడ్పీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ ఎంఏ ఖయ్యూమ్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సీమలదారి సదాశివ్, టీవైఎంఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ భవనానికి స్థల పరిశీలన

సారంగాపూర్, డిసెంబర్ 7: బీర్‌పూర్‌లో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి శనివారం జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేయనుండగా, అధికారులు స్థలాన్ని పరిశీలించి చదును చేయించారు. అనంతరం బీర్‌పూర్, నర్సింహులపల్లి గ్రామాల్లో సబ్ సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో డీఐవో డాక్టర్ శ్రీనివాస్, డీపీవో రవీందర్, తహసీల్దార్ ముంతాజొద్దీన్ పాల్గొన్నారు.

మల్లన్న జాతర ఉత్సవాలు

గొల్లపల్లి, డిసెంబర్ 7: మల్లన్నపేటలోని మల్లికార్జునస్వామి (దొంగమల్లన్న) జాతర ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం దండివారం నిర్వహించగా, సుమారు 20 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. పట్నం వేసి, బంగారం (బెల్లం)తో తులాభారం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. గొల్లపల్లి పీహెచ్‌సీ సిబ్బంది వైద్య సేవలందించారు. ధర్మపురి సీఐ రాంనరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ సతీశ్ బందోబస్తు నిర్వహించారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ రాజమౌళి, ఈవో విక్రమ్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రత్యేక దర్శనం, పట్నాల టికెట్ల అమ్మకం ద్వారా ఆలయానికి రూ. 65,670 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ శాంతయ్య తెలిపారు.

'విజయవంతం చేయాలి'

జగిత్యాల, డిసెంబర్ 7: కోరుట్లలో ఈనెల 8న సీపీఎం మహాసభలు నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం సీపీఎం జెండా ఆవిష్కరించారు. మహాసభలకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలకృష్ణ, విలమలపల్లి వెంకటాచారి, గర్వంధుల రమేశ్, వినోద్, శేఖర్, రఫిక్, జీవన్, సురేశ్, పల్లపు సుజాత, రూప, ఆకుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇతర కులాలను కించపరచడం సరికాదు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 7: ఏ కులం వారైనా ఇతర కులాలను కించపరచడం తప్పు అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వెంకట్ విలేకరులతో మాట్లాడారు. వెలమ సంఘంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై పీసీసీ అధ్యక్షుడికి ఫిర్యాదు చేశామన్నారు. పీసీసీ అధ్యక్షుడు సదరు ఎమ్మెల్యేకు నోటీసులు ఇచ్చి వివరణ కోరగా తక్షణం ఆ ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, వెలమ సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారుడికి సత్కారం

మెట్‌పల్లి, డిసెంబర్ 7: రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ సాధించిన పట్టణానికి చెందిన ముద్రకోల శివసాయిని శనివారం బాలకృష్ణనగర్ సొసైటీ ఆధ్వర్యంలో కాలనీ వాసులు శాలువాతో సత్కరించి, అభినందించారు. మస్కాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శివసాయి రాష్ట్ర స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు తోట ప్రవీణ్, సాంబారి శ్రీనివాస్, తోట ప్రసాద్, రమేశ్, గిరి, చొప్పరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రధానోపాధ్యాయుడి ఎంపిక

రాయికల్, డిసెంబర్ 7: కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయరాజ్ రూపొందించిన ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డీసీఎంస్ చైర్మన్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నాడు. అభయ్‌రాజ్‌ను ఎంఈవో శ్రీపతి రాఘవులు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, రాష్ట్ర బాధ్యుడు రమేశ్, మండలాధ్యక్షుడు గంగారాజు, ప్రధాన కార్యదర్శి నర్సయ్య అభినందించారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

జగిత్యాల టవర్ సర్కిల్, డిసెంబర్ 7: జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ బీఎస్ లతను కలిసి మొక్క అందజేశారు. ఇక్కడ ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, సహాధ్యక్షుడు మహమూద్, టీఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, శ్రీనివాస్‌స్వామి, హరిప్రసాద్, కుమారస్వామి, సంపత్, మహేశ్, మమత, శ్రావణి, ఇంద్రజ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ

కొడిమ్యాల, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా వేణు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనకు అధ్యాపకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్‌కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, నర్సయ్య, భాస్కర్, ప్రవీణ్, దీక్షిత పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాతల ఇక్కట్లు

వెల్గటూర్, డిసెంబర్ 7: మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు తడిశాయి. దీంతో అన్నదాతలు పరదాలు తీసుకువచ్చి వడ్లు తడవకుండా కాపాడుకున్నారు.

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో జిల్లా వాసి ప్రతిభ

జగిత్యాల, డిసెంబర్ 7: గొల్లపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన సీఐఎస్ఎఫ్ పారా మిలిటరీ జవాన్ పాదం మహేందర్ సౌత్ జోన్ నుంచి ఆల్ ఇండియా బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. మహేందర్‌ను సీఐఎస్ఎఫ్ స్పోర్ట్స్ ఆఫీసర్ డిప్యూటీ కమాండర్ వికాస్ సింగ్, కోచ్ మైసూర్, తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ సెక్రటరీ రవీందర్, బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ గువ్వ శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు జలపతి, రాజు, రాజేందర్, అరుణ్, మహిపాల్, సోని, రవీందర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి అభినందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ధర్మపురి, డిసెంబర్ 7: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలనా విజయోత్సవాల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ మాట్లాడారు. ధర్మపురిలో మూసివేత దశలో ఉన్న సంస్కృతాంధ్ర కళాశాలను పునఃప్రారంభించినట్లు తెలిపారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.50 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ లిమిట్ పెంచిన తర్వాత ప్రభుత్వం జిల్లాకు రూ.18 కోట్లు రిలీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు రూ.8.81 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను అందజేశారు. అంగన్‌వాడీ విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ధర్మపురిలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ, సంగనబట్ల సంతోషి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రదర్శన

పెగడపల్లి, డిసెంబర్ 7: మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో 216 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీవో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్/కోరుట్ల రూరల్, డిసెంబర్ 7: సారంగాపూర్, కోరుట్ల మండల పరిషత్ కార్యాలయాల నోటీస్ బోర్డులపై పోలింగ్ కేంద్రాల జాబితాలను ఎంపీడీవోలు చౌడారపు గంగాధర్, వోదెల రామకృష్ణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్, కార్యాలయ సూపరింటెండెంట్లు మధులత, చక్రధర్, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమావేశం

జగిత్యాల, డిసెంబర్ 7: మున్సిపల్ కార్మికులను అణిచివేత ధోరణికి గురి చేస్తే ఉపేక్షించేది లేదని మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే రవి చంద్రన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాలలో శనివారం నిర్వహించిన తెలంగాణ మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం జగిత్యాల మున్సిపల్ కార్మికుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శిగా ఎండీ ఉస్మాన్, గౌరవాధ్యక్షుడిగా వీ మహేశ్, అధ్యక్షుడిగా కే శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చాంద్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా యేసు సతీశ్, కోశాధికారిగా బాలే అజయ్ కుమార్‌తో పాటు 23 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్నస్వామి జాతర

కోరుట్ల రూరల్, డిసెంబర్ 7: ఐలాపూర్ గ్రామ శివారులోని మల్లన్న గుట్టపై గల పూదోట మల్లన్నస్వామి జాతర శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి పూజారులు పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, స్వామి వారిని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు, యాదవ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కమిటీ

జగిత్యాల, డిసెంబర్ 7: జగిత్యాలలోని నలంద డిగ్రీ కళాశాలలో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా కన్వీనర్‌గా చింతల గంగాధర్, కో-కన్వీనర్లుగా చల్ల లక్ష్మణ్ (భీర్‌పూర్), శనిగరపు రాజయ్య (కోరుట్ల), నాడెం శంకర్ (తాటిపెల్లి), గుంపులు రమేశ్ (నేరెల్ల), ఎలిశెట్టి గంగారెడ్డి (కోరుట్ల), ఎల్ల రాజన్న(చల్‌గల్), తురగ శ్రీధర్ రెడ్డి (రాయికల్)ని నియమించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేట భాస్కర్, ఉద్యమ నాయకులు పడాల శ్రీనివాస్, నక్క గంగాధర్ (కేసీఆర్) న్యాయవాది భూమి రమణ, కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, శనిగరపు రాజేశ్, శ్యాం సుందర్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జగిత్యాల, డిసెంబర్ 7: క్రీడలు మానసికోల్లాసం, శారీరక ధారుడ్యానికి దోహదపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉమెన్ బేస్ బాల్ చాంపియన్ షిప్ పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. బీసీసీఐ సహకారంతో హైదరాబాద్‌లో అత్యాధునిక క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నామని, సౌత్‌కొరియా సహకారంతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, బేస్ బాల్ స్టేట్ సెక్రటరీ శ్వేత, కౌన్సిలర్ చుక్క నవీన్, డీఎస్ఎవో రవి, మ